


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు 06




## ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా

# చేపట్టాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టి.జి.ఆర్.ఎ.సి.) సంచాలకులు, అదనపు జనరల్ సంచాలకులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పి. మనోహర్, ఎన్నికల ఖర్చుల పరిశీలకులు ఈ.రాజేశ్వర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి నోడల్ అధికారులు, సహాయ ఖర్చుల పరిశీలకులు, ప్రత్యేక బృందాల అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగుతున్న ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభ్యర్థుల ప్రచారంలో వినియోగించే ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం జారీ చేసిన ధరల పట్టికను అనుసరించి లెక్కించాలని తెలిపారు. 5 వేల జనాభా కంటే అధికంగా ఉన్న సర్పంచ్ స్థానానికి 2 లక్షల 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 1 లక్ష 50 వేల రూపాయలను, వార్డు సభ్యుల స్థానానికి 5 వేల జనాభా కంటే ఎక్కువగా ఉంటే 50వేల రూపాయలు, 5 వేల జనాభా కంటే తక్కువగా ఉంటే 30 వేల రూపాయలను ప్రచార వ్యయ పరిమితి విధించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు బ్యాంకు ఖాతా కలిగి ఉన్నట్లయితే సదరు శాఖలో నూతన కరెంట్ ఖాతాను తెరిచి వినియోగించుకోవచ్చని, ఇతర బ్యాంకు శాఖలలో అయితే నూతన ఖాతా తెరిచి వినియోగించాలని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నిర్దిష్ట నమూనాలో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, సహాయ ఖర్చుల పరిశీలకులు ఖర్చుల వివరాలను పరిశీలించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు అధికారులు, సంఖ్య ఎక్కువగా అవసరం ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికలకు సమానంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసేంత వరకు జిల్లాలోని బెల్ట్ షాపులను మూసి ఉంచాలని, అభ్యర్థుల ప్రచార అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఖర్చుల పరిశీలకులు, నోడల్ అధికారులు, ప్రత్యేక బృందాల అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :** ప్రీ ప్రైమరీ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.



శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు 41 మంది ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 41 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, పాఠశాలలకు వచ్చే విద్యార్థులను అంగన్వాడి కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే కలిగించాలని తెలిపారు. ముఖ్యంగా 3 సం.ల నుండి 6 సం.ల వరకు పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ అధికంగా ఉంటుందని, చిన్న పిల్లలకు చక్కని ప్రేమ ఆప్యాయతలతో బోధించాలని, వారి అభిరుచిని తెలుసుకోవాలని తెలిపారు. వారితో పెయింటింగ్ వేయించాలని, పిల్లలకు సిలబస్ లోని అంశాలతో పాటు మంచి విలువలు నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన తొలిదశ

# నామినేషన్ల గడువు

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో పంచాయతీ ఎన్నికల తొలి దశ నామినేషన్ల దాఖలు గడువు ఇవాళితో ముగియనున్న నేపథ్యంలో, స్థానిక ప్రజలు తక్షణమే నామినేషన్లు దాఖలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఇవాళే చివరి రోజు కావడంతో, ప్రతి గ్రామంలో మైక్ అనౌన్స్మెంట్లు నిర్వహించి ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సహాయక సదుపాయాలు, మార్గదర్శక పత్రాలు, సమాచార బోర్డులు అందుబాటులో ఉంచాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం హెల్ప్డెస్కులను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం అవుతూ, చివరి నిమిషం వరకు ఆలస్యం చేయకుండా వెంటనే నామినేషన్ దాఖలు చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగించేందుకు అన్ని సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**

**మంచిర్యాల,నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పాత విత్తన చట్టం - 1966 ను మార్చి నూతన విత్తన చట్టం - 2025 తీసుకురావాలనే ఆలోచనతో ప్రతిపాదించిన ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు.



శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆదర్శ రైతులు, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు, విత్తన డీలర్లు, ఎఫ్.పి.ఓ. సభ్యులకు అవగాహన కల్పించి, అభిప్రాయ సేకరణ వివరాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పాశ్చాత్య పోకడలకు

# దూరంగా ఉండాలి

**నస్పూర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:** నస్పూర్ పట్టణంలోని రిటైర్మెంట్ కాలనీలో శనివారం విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో సత్సంగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాతృశక్తి ప్రాంత సహ సంయోజిక శ్రీవాణి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, మహిళలు పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉండాలి అని, మహిళలందరూ స్వధర్మాన్ని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు గొట్టిపర్తి కనకతార, జిల్లా కార్యదర్శి వేముల రమేష్, నగర కార్యదర్శి ఇరుకుల రాజేశం, అధ్యక్షులు మొగిలయ్య, ఉపాధ్యక్షులు అల్లం సంపత్, విద్యాసాగర్,కోశాధికారి విష్ణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

ఆదివారం 30 నవంబర్ 2025

## భీమన్న గుట్ట ప్రాంతపు భూముల సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని భీమన్న గుట్ట ప్రాంతపు భూముల సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు. శనివారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో నిర్మల్ ముదిరాజ్ సంఘ బృందం సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విషయమై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు



చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను రాగానే, ఆ ఆదేశాలను అనుసరించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఎవరు ఈ విషయంపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. చేపట్టిన ఆందోళనలు విరమించాలని కోరారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటకారి సాయన్న, జిల్లా అధ్యక్షులు గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి, యువజన సంఘ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి చరణ్, ఉపాధ్యక్షులు అర్జున్ రాజ్, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం ఆందోళనకారులతో దీక్ష విరమింపజేసిన ఆర్డిఓ. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు, భీమన్న గుట్ట సమస్య పరిష్కారం కొరకు గత ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్న వారితో ఆర్డీవో రత్నకళ్యాణి, నిమ్మ రసాన్ని అందజేసి దీక్షను విరమింప చేసారు. తమ ఆందోళనలను అర్థం చేసుకొని, సమస్య పరిష్కారం కొరకు చొరవ తీసుకున్నందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు, దీక్ష విరమింప చేసిన ఆర్డీవో కు దీక్ష చేపట్టినవారు కృతజ్ఞతలు తెలియజేశారు. దీక్ష విరమింపచేసిన వారిలో ఆర్డిఓ వెంట తహసిల్దార్ రాజు ఉన్నారు.

## ఓ సి ఎక్సటెన్షన్ పై రామకృష్ణపూర్ కు ఉజ్వల భవిష్యత్తు

**రామకృష్ణాపూర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ఫేస్ -2 లో భాగంగా డిసెంబర్ 3 వతేదీ నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణాపూర్ ఆర్కె-4 గడ్డ వాసులతో ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జి ఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రామకృష్ణాపూర్ లోని ఓసి ఎక్సటెన్షన్ వలన రామకృష్ణపూర్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలియజేశారు. స్థానిక ప్రజలంతా పబ్లిక్ ఇయర్ రింగ్ లో పాల్గొని మీ మీ అభిప్రాయాలు తెలియ పరచి సహకరించాలని అన్నారు.ఓసి జీవితకాలం 18 సంవత్సరాలు ఉంటుందని, అలాగే ఆర్ కె -4 గడ్డ రామకృష్ణాపూర్ వాసులు చెప్పిన అభిప్రాయాలను కూడా విని. వారు ఇచ్చిన మెమోరాండం స్వీకరించారు. ఓసి రావడం వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ ఓ టు జిఎం, జి.ఎల్.ప్రసాద్, రామకృష్ణాపూర్ ఏఐటిసి బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ ఆలీ, డి జి ఎం (పర్సన పర్సనల్) సి.హెచ్. అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎన్విరాన్మెంట్ అధికారి. వెంకట్ రెడ్డి, ఏజెంట్లు ప్రాజెక్టు ఆఫీసర్లు, ఉన్నతాధికారులు ఆర్ కె -4 గడ్డ నివాసులు, పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

### 3 నామినేషన్ల స్వీకరణ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వెల్లడి

**భీమిని నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్:**

భీమిని మండలంలోని 12 గ్రామపంచాయతీలకు 100 వార్డులకు నామినేషన్ల స్వీకరణ కోసం మూడు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో బచ్చలవార్ గంగా మోహన్ తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యా వనరుల కేంద్రంలో మరియు మ ల్లిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని వెళ్ళ డించారు, భీమిని కేంద్రంలో భీమిని లక్ష్మీపూర్ కర్జి బీన్పూర్ అక్కడ పల్లి పంచాయతీల ఇక్కడ నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని మండల విద్యా వణుల కేంద్రాల్లో కేస్లాపూర్ చిన్న గుడిపేట పెద్ద గుడిపేట బిట్టురుపల్లి పంచాయతీల నామినేషన్లను ఈ కేంద్రిలో స్వీకరించడం జరుగుతుందని అన్నారు ఇంకా మల్లీ గ్రామపంచాయతీ కార్యాలయంలో మల్లిడి వెంకటాపూర్ విగామ చిన్న తిమ్మాపూర్ గ్రామ పంచాయతీల నామినేషన్లను ఇక్కడ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు నామినేషన్లు వేసే అన్ని పత్రాలను సరిచూసుకొని నామినేషన్ పత్రాన్ని పూర్తిగా చదువుకొని అన్ని విభాగాలను పూర్తి చేసి తప్పులు లేకుండా వ్రాసి ఇవ్వాలని స్మృతినిలో దరఖాస్తులు తిరస్కరణకు గురికాకుండా చూసుకోవాలని ఎంపీడీవో తెలిపారు ఈ నామినేషన్ల స్వీకరణ కోసం భీమిని కేంద్రానికి పి వెంకటస్వామి రెండవ కేంద్రంలో ఎన్ కృష్ణమూర్తి మూడవ కేంద్రంలో అసిస్టెంట్ ఇంజనీర్ జయంత్ ను నియమించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు అనంతరం అధికారులతో సమావేశాన్ని నిర్వహించి నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి గొడవలు తలెత్తకుండా చూసుకోవాలని అడిగిన వాళ్లకు నామినేషన్ పత్రాలను ఇవ్వాలని అన్ని సరిచూసుకున్న తర్వాత నామినేషన్ పత్రాలను స్వీకరించి భద్రపరుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పెష్కార్ రవికుమార్ సూపరిండెంట్ వేణుగోపాల్ గౌడ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మెల్ పాఠశాల పూర్వ ఉపాధ్యాయురాలికి అపూర్వ సత్కారం

### -రచయిత్రి కావాలన్న కోరికను నెరవేర్చిన పూర్వ విద్యార్థులు

### -అంగరంగ వైభవంగా 'రూట్స్ ఆఫ్ జాయ్' పుస్తక విష్కరణ

**మందమర్రి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**



పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో 1985 నుండి 2007 వ సంవత్సరం వరకు 22 సంవత్సరాలపాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగి తమ



ఉన్నతికి పాటుపడిన ఉపాధ్యాయురాలు ఓ.ఎం మేరీ కుటుంబానికి సంతోషాన్ని, ఆనందాన్ని కలిగించే మూలాల పదాలను కూర్పుగా చేసి రచించిన "సంతోషానికి మూలాలు" పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత్రి కావాలనుకున్న ఆమె చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో కార్మెల్ అకాడమీ వేదికగా మారింది. మందమర్రి పట్టణం కార్మెల్ అకాడమీలో 1994 సంవత్సరంలో విద్యను అభ్యసించిన కాంచనపల్లి రజిత, 1993 బ్యాచ్ కు చెందిన బస్వపత్రుని మోహన్, 1998 విద్యా సంవత్సరానికి చెందిన నల్లాల వినయ్, రాజేంద్రప్రసాద్, 1999 బ్యాచ్ విద్యార్ధి వినయ్, 1996 బ్యాచ్ ఒరిజో కంపెనీ అనిల్ కుమార్, మహేష్, 1994 బ్యాచ్ విశ్వాస్ ట్రస్ట్ కళ్యాణ్ లతో పాటు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఓ.ఎం మేరీ రచించిన రూట్స్ ఆఫ్ జాయ్ (ఆనందానికి మూలాలు) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ జోసఫ్ కున్నత్, ఫాదర్ థామస్ నెలియాని, అకాడమీ ఫాదర్ జేవిఆర్ రెక్స్ ఎస్ జె, పూర్వ ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓ.ఎం మేరీ మాట్లాడుతూ కుటుంబం బాగుంటే దేశం బాగుంటుంది.. దేశం బాగుంటే ప్రపంచం బాగుంటుంది.. అనే మూలాలను సూచిస్తూ రెండు సంవత్సరాలు రచించిన కథను పుస్తక రూపంలో అచ్చు వేయాలని పూర్వ విద్యార్థురాలు కాంచనపెల్లి రజితకు తెలుపగా, మోహన్, వినయ్ రాజేంద్రప్రసాద్ ల సహకారంతో ప్రస్తుతానికి 300 పుస్తకాలు అచ్చు అయ్యాయని తెలిపారు. ఈ పుస్తకంలో కుటుంబ విలువలను, ప్రేమ అభిమానాలను తెలియజేస్తూ 12 అధ్యాయాలుగా విభజించి జీవితంలో ఆనందానికి మూలాలు కుటుంబం నుండి లభిస్తాయనే ముఖ్య అంశంతో పొందుపరిచినట్టు ఆమె వెల్లడించారు. ఉమ్మడి కుటుంబంలో పెరిగిన పిల్లలు తల్లిదండ్రుల పట్ల ప్రేమ గౌరవాలు ప్రదర్శిస్తూ, భావ స్వేచ్ఛ కలిగి, సంస్కృతి సంప్రదాయాలు, పద్ధతులు నేర్చుకుంటూ ఉత్తమ బాటల వెంట ప్రయాణాలు కొనసాగించి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో ఉమ్మడి కుటుంబాలు వద్దనుకుని వేరుగా ఉంటున్న తల్లిదండ్రులకు పిల్లల మధ్య పరస్పర అవగాహన కరువై మొబైల్ ఫోన్లకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కుటుంబం బాగుంటే సమాజంతో పాటు దేశం, ప్రపంచం బాగుంటుందని వివరించారు. ప్రతి కుటుంబంలో వృద్ధులతో కలిసి ఉంటే వారు అందించే అవగాహనతో ఆదర్శ కుటుంబంగా నిలుస్తారని వెల్లడించారు. ఈ పుస్తక ఆవిష్కరణలో సుమారు రెండు వందల మందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొనగా, ఈ పుస్తక ఆవిష్కరణ విజయవంతానికి సహాయ సహకారాలు అందించిన కార్మెల్ అకాడమీ ఫాదర్ జెవిఆర్ రెక్స్ ఎస్ జె కు పూర్వ విద్యార్థుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమంపై సమీక్షా సమావేశం

**మందమర్రి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

కాంట్రాక్ట్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు అందించబడే ప్రయోజనాలపై సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగులతో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నేతలతో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమం కోసం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం మందమరి ఏరియాలోని సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులతో ఏరియా ఎస్ఓ టు జిఎం జి.ఎల్. ప్రసాద్, బెల్లంపల్లి ఏరియా ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, బిసిడిఓ గోదావరిఖని బ్రాంచ్ మేనేజర్ ఈఎస్ఐ ఈ. కిరణ్ కుమార్ లు పాల్గొని కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం




నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని బ్రాంచ్ మేనేజర్ ఈఎస్ఐ ఈ. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) స్కీం పథకంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు అందించబడే ప్రయోజనాలు, అనారోగ్య ప్రయోజనం, బీమా బెనిఫిట్స్, ప్రసూతి, వైద్యం, సూపర్ స్పెషాలిటీ ట్రీట్మెంట్, లైఫ్ టైం పెన్షన్ వంటి ప్రయోజనాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటియుసి రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రెటరీ అక్బర్ అలీ, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, సీనియర్ పిఓ సందీప్, సీనియర్ పిఓ శంకర్, రామ్ నరేష్ (ఈఎస్ఐ) అన్ని గనుల సంక్షేమ అధికారులు, ఏఐటియుసి యూనియన్ నాయకులు సుదర్శన్, సి.వి రమణ, ఇప్పకాయల లింగయ్య పాల్గొన్నారు.

### శిశు మందిరాలు సంస్కృతి

## సాంప్రదాయాలకు నిలయాలు

**భైంసా టౌన్,నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయం పులే నగర్ పాఠశాలలో రెండు రోజుల పర్యటనలో భాగంగా సరస్వతి విద్యాపీఠం స్టేట్ అకాడమిక్ ఇంచార్జ్ ఆఫ్ తెలంగాణ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పంచపరివర్తనలో భాగంగా పర్యావరణ పరిరక్షణ,సామాజిక సమరసత, నాగరికత కర్తవ్యం,స్వదేశీ జాగరణ,కుటుంబ ప్రబోధన్ అంశాలను సమాజంలో తీసుకెళ్లి సమాజాన్ని జాగరుకం



చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ విభాగ్ అకాడమీ ఇన్చార్జ్ కె వేణుమాధవ్,విభాగ్ కార్యదర్శి సరికొండ దామోదర్,జిల్లా కార్యదర్శి పురస్తు గోపాలకిషన్,జిల్లా అధికారులు డాక్టర్ నాగేష్,ఇటాలిక్ హ్యాండ్ రైటింగ్,ఇంగ్లీష్ గ్రామర్ ట్రైనర్ భగవాన్ దాస్, అదిలాబాద్ విభాగ్ ఉపాధ్యక్షులురమేష్ మాశెట్టివార్,శైలేష్ మాశెట్టి వార్,ఎర్రవార్ బాలాజీ,క్షేత్ర సంగీత ప్రముఖ సాయినాథ్, పాఠశాల ప్రధానాచార్యులు బి.దేవేందర్, పాఠశాల అకాడమిక్ ఇన్చార్జి సట్ల పోతన్న పాల్గొన్నారు. సరస్వతి శిశు మందిరాలు విద్యతో పాటు విలువైన మంచి సంస్కారాలు నేర్పిస్తాయని ఈ విద్యార్థులే రేపు సమాజంలో మంచి పౌరులుగా దేశానికి సేవ చేస్తారని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది.

సూర్య www.suryaa.com
ఆదివారం 30 నవంబర్ 2025

## ఎన్నికల నేపథ్యంలో పులిమడుగు గ్రామాన్ని
# సందర్శించిన మంచిర్యాల డిసిపి..భాస్కర్

**రామకృష్ణాపూర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నందున శనివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమడుగు గ్రామంలో గల పోలింగ్ బూత్ లను పరిశీలించిన మంచిర్యాల డిసిపి భాస్కర్. ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున ఏర్పాటు చేయబోతున్నటువంటి బందోబస్తు, పులిమడుగు గ్రామంలో గల పోలింగ్ బూత్ లను తనిఖీ చేసి విద్యుత్ సరఫరా, ప్రహరి గోడ అదేవిధంగా పోలింగ్




బూత్ కు ఇరువైపులా ఉన్నటువంటి ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించినారు, ఆ తర్వాత గ్రామంలోని ప్రజలతో, ముఖ్యంగా యువకులతో మాట్లాడి అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనీ, ఎన్నికల సమయంలో ప్రజలు యువకులు ఎలాంటి గొడవలకు పాల్పడరాదని ఎన్నికల సమయంలో నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం చాలా తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని పులిమడుగు ప్రజలందరికీ తెలిపారు. అదేవిదంగా ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డికీ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్ వెంట బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న రెడ్డిమల్ల దాస్

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన చిత్ర మిషన్ ఐ కేర్ ఫౌండర్ చైర్మన్, కంటి వైద్య సహాయకులు రెడ్డి మల్ల దాస్ ప్రతిరోజు ఒక ఊరికి వెళ్ళి కంటి సంరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. కంటి సంరక్షణ



కోసం ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతున్నారు. సెల్ ఫోన్ స్క్రీన్, టీవీలు చూడడం వల్ల కన్నులు బలహీనతకు గురి అవుతాయని, పెద్దలు పిల్లలను వీలైనంత వరకు సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని అంటున్నారు. తన దగ్గరికి వస్తున్న కంటిచూపు రోగులలో ఎక్కువ శాతం మంది చిన్నపిల్లలే ఉంటున్నారని అంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ద్వారా కంటి చూపును కాపాడుకోవచ్చని అంటున్నారు. ప్రతినిత్యం గ్రామ గ్రామం తిరుగుతూ ప్రజలు ఎక్కడ కనిపిస్తే అక్కడ అగి కంటి సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తున్న దాస్ ను ప్రజలు, పుర ప్రముఖులు అభినందిస్తున్నారు.

## అభివృద్ధి పంథాలో రీమ్మ
# జంగు బాయి సర్పంచ్‌గా ఏకగ్రీవం

**సిరికొండ నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీ అభివృద్ధిని ముందుంచుకుని రీమ్మ గ్రామస్థులు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. గ్రామ ప్రజలు చర్చించి, ఏకాభిప్రాయానికి వచ్చి పేందుర్ జంగు బాయిని సర్పంచ్‌గా ఎన్నుకోవాలని నిర్ణయించారు. పంచాయతీ పాలకవర్గాన్ని కూడా ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా నిలబెట్టడం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. శనివారం సర్పంచ్ అభ్యర్థి జంగు బాయి తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులందరూ తమ నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్న లక్ష్యంతో గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఏకమై ముందుకు వచ్చిన తీరు ప్రత్యేకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రీమ్మ గ్రామ పటేల్ శంకర్, రాజంపేట, గ్రామ పటేల్ పెందుర్ గుణవంత్ రావ్, మాజీ సర్పంచ్ పెందుర్ అనిల్ కుమార్, మాజీ జెడ్పీటీసీ కుమరం చంద్రకళ రఘురాం, గ్రామస్తులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ బలపరిచి గ్రామాల అభివృద్ధికి సహకరించండి

## -ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ ని బలపరచి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ ప్రజలను కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐబీ గెస్ట్ హౌస్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మాట్లాడుతూ.. నా ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరమైన సహాయ సహకారాలు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో మంచిర్యాల నియోజకవర్గం ఉండేలా ముందుకు సాగుతున్నామన్నారు. అభివృద్ధి ఆకాంక్షించే ప్రజలారా రానున్న సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అందరిని గెలిపించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలుద్దామని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేద్దామని కోరారు. ఈ సమావేశంలో హాజీపూర్, లక్షెట్టిపేట్ , దండేపల్లి మండలాల గ్రామాలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించి, 61 గ్రామాల సర్పంచ్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మూడు మండలాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## క్రైస్తవుల సమాధుల కోసం
# రెండు ఎకరాల స్థలం కేటాయింపు

**రామకృష్ణాపూర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం ఆర్కేపి పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు టి ప్రభుదాసు ఆద్వర్యంలో కార్మిక శాఖ మంత్రి చెన్నూరు శాసనసభ సభ్యులు గడ్డం వివేక వెంకటస్వామిని కలిసి క్రైస్తవుల సమాధుల స్థలం కోసం, కమ్యూనిటీ హాల్ కోసం మెమోరాండం ఇవ్వగా స్పందించిన కార్మిక శాఖ మంత్రి మంచిర్యాల జిల్లా కలెక్టర్ తో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్



తో మాట్లాడి క్రైస్తవుల సమాధుల కోసం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డంపు యార్డు పక్కన కొద్ది దూరంలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు ఈ విషయమై వివరణ ఇస్తూ మన మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ 2 ఎకరాల సింగరేణి స్థలాన్ని క్యాతనపల్లి మున్సిపాలిటీ క్రైస్తవుల సమాధుల కోసం సరెండర్ చేశారని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ యొక్క స్థలం చుట్టూ హద్దురాళ్లు ఏర్పాటు చేసి కంచె నిర్మిస్తామని అందులోనే భాగంగా లైటింగ్, నీటి సదుపాయం కల్పిస్తామని ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది కాబట్టి పనులు ఒకదాని తరువాత మరొకటి చేస్తామని అన్నారు. ఆర్కేపి పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ బీమా సామ్యూల్, సెక్రెటరీ టి జాషువా, ట్రెజరర్ రవి రఘుయెల్ మంత్రి ని కలుసుకొని క్రైస్తవ సమాజానికి కావలసిన కొన్ని అవసరాలను అడిగినప్పుడు మా కోరిక మేరకు సమాధుల స్థలమును ఏర్పాటు చేసినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి కి, క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముధోల్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం
## కుటుంబం నిరాశ్రయం

**ముధోల్, నవంబర్27, సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో గడ్డం రమేష్ ఇల్లు దగ్ధమైంది. కుటుంబసభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం బయటకువెళ్లారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ తో ఇంట్లో నిప్పంటుకుంది. ఇంట్లో బీరువాలోని సామాన్లు, వస్తువులు, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సంఘటన స్థలాన్ని ఎస్ఐ బిట్ల పెర్సిస్ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు గమనించి వెంటనే మంటలను అదుపు చేయడంతో భారీ ప్రమాదం తప్పింది. ఫైర్ ఇంజన్ రావడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో బాధిత కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



# పోలీసు అక్కకార్యక్రమానికి విశేష స్పందన

## -ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**-బాలికలకు మహిళలకు అండగా, రక్షణగా, తోబుట్టువుగా పోలీసు అక్క. - ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల కళాశాల నందు అవగాహన కార్యక్రమాల నిర్వహణ - జిల్లాలో 20 రోజుల వ్యవధిలో 5330 విద్యార్థులకు అవగాహన, 173 పాఠశాలలు, 31 గ్రామాలు సందర్శన,18 పెట్టీ కేసుల నమోదు**

**ఆదిలాబాద్, నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పోలీసు అక్కలు మహిళలకు, బాలికలకు తోబుట్టువులుగా మారి వారి సమస్యలకు పరిష్కారం చూపించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల వద్ద నుండి విశేష స్పందన లభిస్తుందని, విద్యార్థుల స్వయంగా పోలీసు అక్కలకు తమ సమస్యలను తెలియజేయడం వల్ల వారికి తగ్గ పరిష్కారాన్ని చూపించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు జిల్లాలోని విధులు నిర్వర్తిస్తున్న 19 పోలీసు అక్క సిబ్బందిచే మరియు షీ టీం బృందంచే జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు



పాఠశాల కళాశాల నందు సందర్శించి పోలీసు అక్క కార్యక్రమాన్ని నిర్వహించి బాలికలకు అండగా, ధైర్యంగా నిలవాలని వారి కుటుంబ సభ్యులుగా తయారవ్వాలని సూచించారు. బాలికలకు పాఠశాలనందు మరియు ఇంటి నందు దారి మధ్యలో ఎలాంటి సమస్యలున్న పోలీసుల దృష్టికి తీసుకువచ్చి దానిని పరిష్కరించే దిశగా చర్యలను తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఎలాంటి వేధింపులైన, చిన్న సమస్యలైనా విద్యార్థులు మీ దృష్టికి తీసుకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు వారితో మమేకం అవ్వాలని సూచించారు. పోలీసు అక్క కార్యక్రమం ప్రారంభమై 25 రోజులు కాగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అక్క కై ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిఉన్న 19 మంది మహిళా పోలీసు సిబ్బంది ద్వారా 173 పాఠశాలలను సందర్శించడం జరిగిందని వీటి ద్వారా దాదాపు 5330 విద్యార్థినిలకు పోలీసు అక్క ద్వారా భరోసాను కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ 25 రోజులలో జిల్లావ్యాప్తంగా 31 గ్రామాలను అదనంగా సందర్శించి మహిళలతో షీ టీం సహకారంతో సంప్రదించడం జరిగిందని తెలిపారు. పోలీసు అక్క ద్వారా దాదాపు 27 కౌన్సిలింగ్ కార్యక్రమాలు, 18 ఈ పెట్టి కేసులను నమోదు చేసి ఆకతాయిల ఆగడాలను అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఇకముందు మహిళల వేధింపులు జరగకుండా పోలీసు అక్క షీ టీం బృందాలు జిల్లాలో అందుబాటులో ఉంటాయని, ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించడానికి 8712659953 నంబర్ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాక్ టచ్, ఫోక్సు, సోషల్ మీడియా క్రైమ్స్ లపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ ప్రేమ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 30 నవంబర్ 2025

# నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి...సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఆల్బర్ట్

**పెంచికల్ పేట్, నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

పెంచికలపేట్ మండలంలో సర్పంచ్ స్థానాల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, సహాయ జిల్లా ఎన్నికల అధికారి అల్బర్ట్ ఈ విషయాన్ని ధృవీకరించారు. శనివారం నామినేషన్ల స్వీకరణకు కావలసిన సామాగ్రి అధికారులుకు అందజేసినట్లు ఆయన తెలిపారు.నామినేషన్లు నేటి ఆదివారం ఉదయం 10:30ని నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు. అలాగే, రెండు రోజుల పాటు నామినేషన్ స్వీకరణ గడువు అమల్లో ఉంటుంది అని ఆయన తెలిపారు. పెంచికల్ పేట్ మండలం లో నాలుగు నామినేషన్ కేంద్రాలు వాటి వివరాలు 1, చెడ్వాయి రైతు వేదిక.. లో నాలుగు గ్రామ పంచాయితీలు దరోగపల్లి, చెడ్వాయి, పోతపల్లి, బొంబాయి గూడ 2, ఎల్కపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ ఓంచాయితీ లు, అగరగూడ, పెంచికల్ పేట్, ఎల్కపల్లి. 3, లోడ్ పల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం లో గ్రామ పంచాయితీ లు, కొండపల్లి,లోడ్ పల్లి, ఎల్లూర్. 4, కమ్మర్ గాం గ్రామ పంచాయితీ లో రెండు గ్రామ పంచాయితీలు, కమ్మర్ గాం, మురళి గూడ గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో రిటర్నింగ్ అధికారులు గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.




# కాగజ్నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుని గా
# ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ అహ్మద్ పాషా

**కాగజ్నగర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా
కాగజ్‌నగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ (రిజిస్ట్రేషన్ నంబర్ 259. యొక్క) అధ్యక్షునిగా శనివారం రోజు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో అహ్మద్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రిజిస్ట్రేషన్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు వడ్నాల వెంకన్న ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉన్న అధ్యక్షుడు రతన్ కుమార్ పై



ఆరోపణలు ఉన్నాయని, కమిటీ సభ్యులను సంప్రదించకుండానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతో ప్రెస్ క్లబ్ ఉనికికే ప్రమాదం అని భావించి కనీసం కమిటీ సభ్యులను కూడా గౌరవించకుండా దురుసుగా ప్రవర్తిస్తున్నాడని. కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయడంతో గౌరవాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సమావేశం ఏర్పాటు చేసి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వారు తెలిపినారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అహ్మద్ పాషా మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని మీడియా మిత్రులతో, కమిటీ సభ్యులతో సంప్రదించి ఏ నిర్ణయం అయినా అందరి సమ్మతితో తీసుకొని, జర్నలిస్టులకు ఏ సమస్య ఎదురైన, ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు రావలసిన అన్ని సదుపాయాలపై తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని, సంఘాలకు, గ్రూపులకు అతీతంగా అందరిని కలుపుకుంటూ ముందుకు సాగుతా అని ఈ అవకాశం ఇచ్చిన గౌరవ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, మరియు కమిటీ సభ్యులకు తోటి మీడియా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# కుష్టువ్యాధి కట్టడికి కట్టుదిట్టమైన చర్యలు
## -రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు

**మందమర్రి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

అంగవైకల్యానికి దారి తీసే కుష్టువ్యాధి విస్తరించకుండా వైద్యారోగ్య శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు స్పష్టం చేశారు. మందమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న వైద్య సేవలపై ఆరోగ్య ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో బాక్టీరియం లైబ్రరీ అనే బ్యాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వస్తుందని, ఇది ముఖ్యంగా చర్మానికి నరాలతో సోకుతుందని, కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చునని, దీనికి వయసు లింగ బేధం లేదని, కుష్టు వ్యాధి వంశపార్యపర్యం, శాపం, పాపం అంతకన్నా కాదని అన్నారు. చర్మంపై గోధుమ రంగులో మొద్దుబారిన, స్పర్శ లేని మచ్చలు ఏర్పడుతాయని, తిమ్మిరితో కూడిన మచ్చలు, పాలిపోయిన మచ్చలు ఉంటాయని, ఇవి కనిపిస్తే ప్రాథమిక లక్షణాలుగా గుర్తించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రెఫర్ చేయాలని సూచించారు. కుష్టురోగులు పూర్తి సమాధిక జీవితం గడపవచ్చు కావున ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా తెలిసిన వివరములు ప్రకారం మంచిర్యాల జిల్లా ఎండమిక్ లో ఉన్నందున కుష్టు వ్యాధిని గుర్తించడం అవగాహన కార్యక్రమం చేపట్టడం రికార్డులు నమోదు చేయడము, ఎం డి టి చికిత్స ద్వారా నయం చేయవచ్చును కావున ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా 2027 వ సంవత్సరం నాటికి పూర్తిగా రాష్ట్రంలో కుష్టి వ్యాధి నిర్మూలనలో ముందుండాలని అదేవిధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లాలో సుమారు 87 కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కుష్టు వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ మానస, రాష్ట్ర టీం నుండి చారి, సకల రెడ్డి, రాఘవయ్య, డిపి ఏమోలు నాందేవ్ సత్తయ్య, సిహెచ్ఓలు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# మన్ కీ బాత్ పట్టణ కన్వీనర్ గా ఎనుగందుల నారాయణ

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

మన్ కీ బాత్ ఖానాపూర్ పట్టణ కన్వీనర్ గా ఎనుగందుల నారాయణ ను



నియమిచ్చినట్లు బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ తెలిపినారు. ఈ సందర్భంగా నూతనంగా నియమతులైన నారాయణ మాట్లాడుతూ మన్ కీ బాత్ కార్యక్రమం ను ప్రతి ఒక్కరు చూసేటట్లు తన వంతు కృషి చేస్తానని అన్నారు. నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లెల్లో ఎన్నికల సందడి షురూ
# నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**నెన్నెల నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

మండలంలో గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల సందడి ఆదివారం నుంచి మొదలుకానుంది మండలంలోని 19 గ్రామ పంచాయతీలు 158 వార్డులకు గాను నేటి నుండి నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలాన్ని ఏడు క్లస్టర్లు గా విభజించి



ఏడు కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరించనున్నారు. మన్నెగూడ గ్రామ పంచాయతీలో మన్నెగూడ, జంగల్పేట, కోనంపేట, నెన్నెల్లో నెన్నెల, కృష్ణపెల్లి, నందనపల్లిలో, నందలపల్లి, ఘన్పూర్, జోగాపూర్, మైలారంలో, మైలారం, గొల్లపల్లి, మెట్పల్లిలో, మెట్పల్లి, నార్వాయిపేట, గుండ్లసోమారం చిత్తాపూర్, అవడంలో, అవడం, గంగారం, జండా వెంకటాపూర్, కొత్తూరులో, కొత్తూరు, చిన్న వెంకటాపూర్, లలో సర్పంచ్ వార్డ్ మెంబర్ల అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు గెలుపు ఓటములపై ఎవరి అంచనాల్లో వారున్నారు వారు ఉన్నారు. అభ్యర్థులు ఇప్పటినుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తున్నారు ఏది ఏమైనా నేటి నుంచి పల్లెల్లో పండగ సందడి నెలకొననుంది.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా
# సోమవారం ప్రజావాణి రద్దు
## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో, వచ్చే సోమవారం కలెక్టరేట్‌లో జరగాల్సిన ప్రజావాణి




కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి కొనసాగుతున్నంత వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని, కోడ్ ముగిసిన వెంటనే ప్రజావాణిని తిరిగి యథావిధిగా ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆమె ఆ ప్రకటనలో సూచించారు.

# టిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన
# నాగమల్యాల్ తాజా
## మాజీ సర్పంచ్ గ్రామ పటేల్ గ్రామస్తులు

**నేరడిగొండ నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని నాగమల్యాల గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ పటేళ్లు గ్రామస్తులు బి ఆర్ఎస్ పార్టీని వీడి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు గ్రామస్తులు తెలిపారు. వారిని ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగమల్యాల్ గ్రామస్తులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అధికారపాటితో కలిసి మా ఊరును అభివృద్ధి పథంలో నడిపిస్తామని గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా ఆడే



గజేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఎక్కడ వేసిన గోంగలి అక్కడే ఉందని కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. నాగమల్యాల్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆడే గజందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు భీముడు నారాయణ గ్రామ పటేళ్లు గంగారం తోట గంగాధర్ గంగారం యువకులు మహేందర్ మండల అధ్యక్షులు ఆడే వసంతరావు కుంటాల మాజీ సర్పంచ్ అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బానోత్ వసంత్, జాదవ్ కపిల్ దేవ్, ఆడే రమేష్, వసంత్ రావు, ఎండి సద్దాం, మౌలానా, గజ్జల అశోక్ గట్టు అశోక్,సంతోష్,దేవేందర్, లక్ష్మణ్, నాగ మల్యాల్ గ్రామస్తులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న అటవీ అధికారులు
# పులి దాడిలో మృతిచెందిన ఆవు
## యజమానులకు ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన్ ఇంధన్ పల్లి రేంజ్ లో ఇటీవల పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవు యజమానులైన కూచాడి శ్రావణ్ రావు, సత్యం రావు లకు ప్రభుత్వం విడుదల చేసిన 25వేల రూపాయల నష్టపరిహారాన్ని ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ అందచేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమకు సమాచారం లేకుండా ఎవరు అడవిలోకి వెళ్లవద్దని, పులి ఎక్కడ తిరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ లు హనుమంత రావు, రవి, బీట్ ఆఫీసర్లు తన్వీర్ భాష, శ్రీనివాస్ మరియు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.




# గర్భిణీ మహిళలకు రక్తదానం చేసిన
# పెంచికల్ పేట్ యువకుడు

**పెంచికల్ పేట్ నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్ పేట్ మండల కేంద్రానికి చెందిన యువకుడు కాశిపాక రాకేష్ అత్యవసర సమయంలో గర్భిణీ మహిళకు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. గర్భిణీ మహిళకు రక్తం తక్షణం అవసరం అయిన పరిస్థితిలో, ఒక ఫోన్ కాల్ వచ్చిన వెంటనే కాశిపాక రాకేష్ కాగజ్ నగర్ కు వెళ్లి రక్తం దానం చేసి నిజాయితీ చూపించాడు.తన సహాయంతో ఆ బాధిత మహిళ సురక్షితంగా ఉంది అని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కాశిపాక రాకేష్ ను మహిళా కుటుంబ సభ్యులు అభినందించారు.

## ఉద్యోగ విరమణ పొందిన కార్మికునికి ఘనంగా సన్మానం

**రామకృష్ణాపూర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ ఇంజనీరింగ్ కార్యాలయంలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్ హుస్సేన్ శనివారం ఉద్యోగ విరమణ పొందడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ ఎస్ ఈ శ్రీధర్, ఏఐటీయూసీ నాయకులు ఎండి అక్బర్ అలీ, ఇప్పకాయల లింగయ్య,



ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ముకుంద రెడ్డి పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కఉద్యోగి తమ జీవితంలో ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ చేయవలసిందే అని అన్నారు. తన కర్తవ్య నిర్వహణలో ఏఐటియుసి నాయకునిగా హుస్సేన్ అందరి మన్ననలు పొందాడని అని అన్నారు, తన శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో జెఈ దేవకుమార్, జెఈ విజయకుమార్, సీనియర్ సూపర్వైజర్ ఆర్ వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ గుర్రం శ్రీనివాస్, టీబీజీకేస్ ఫిట్ సెక్రటరీ సంతోష్, ఫిటర్స్, పంపు ఆపరేటర్స్, వాల్ ఆపరేటర్స్, ఇతర ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

### అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణ. - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

దివ్యాంగులకు అన్ని రంగాలలో ప్రోత్సాహకం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం, సాయంత్రం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు అందరూ ప్రోత్సాహకాన్ని అందిస్తూ, సమాజంలో భాగస్వామ్యం చేయాలన్నారు. గతంలో ఎంతోమంది దివ్యాంగులు పట్టుదలతో శ్రమించి వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. ఇటీవలి అందుల క్రికెట్ ప్రపంచ కప్ భారత



జట్టు గెలుచుకుందని ఉదాహరించారు. దివ్యాంగులంతా క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని చెప్పారు. క్రీడల వల్ల ఉల్లాసం కలుగుతుందని వివరించారు. దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. తప్పకుండా డిఆర్ సి సమావేశాలు నిర్వహించి, సమస్యలను తెలుసుకుంటూ, తగు చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాంగులు తమ నైపుణ్యాలు పెంచుకొని, వివిధ రంగాలలో ప్రగతి సాధించాలని సూచించారు. జెండాను ఊపడం ద్వారా దివ్యాంగుల పరుగు పందెపు పోటీలను ప్రారంభించారు. పోటీలలో పాల్గొన్న వారిని అభినందించారు. దివ్యాంగులతో కలిసి చెస్, క్యారం బోర్డు ఆడారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీపీఆర్వో విష్ణువర్ధన్, సంక్షేమ శాఖ అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన

## ఆదర్శ పాఠశాల విద్యార్థిని

**మందమర్రి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అను అండర్ 17 జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాలో ఈ నెల 15-17 తారీఖులలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఫుట్ బాల్ ఎంపిక పోటీలలో ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అను



బాలికల విభాగంలో పాల్గొని సత్తా చాటి త్వరలో జార?ండ్ రాష్ట్రంలో డిసెంబర్ 17 నుండి19 తారీఖు వరకు జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి చిన్నక్క తదితరులు పాల్గొన్నారు..

### బీజేపీ పార్టీలో చేరిన మోర్లిగూడ

## జిల్లేడ గ్రామానికి చెందిన నాయకులు

**పేంచికల్ పేట్, నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్ :**

కాగజనగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం రోజు పెంచికల్ పేట్ మండలం మోర్లిగూడ, జిల్లేడ గ్రామానికి చెందిన పోర్తేటి ప్రభాకర్ ఇతర



నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు.వీరికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించి పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘనపురం నాగేష్ , జునగరి మధుకర్, ప్రభాకర్, శోభన్, శ్రీకాంత్, చంద్రశేఖర్, శంకర్, జాడి శ్రీనివాస్, అరవింద్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పి సీఈవోగా గోవింద్ చేసిన

## సేవలు మరువలేనివి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ పొందడం సహజమని తెలిపారు. జెడ్పీ సీఈవో గా ఇస్లావత్ గోవింద్ చేసిన సేవలు మరువలేనివి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ, తన కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నిర్వర్తించారని అన్నారు. జిల్లా ఇంచార్జ్ ఉపాధి కల్పన అధికారిగా కూడా ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఆ వివిధ శాఖల్లో, వివిధ హోదాల్లో మచ్చలేకుండా తన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారని అన్నారు. నూతనంగా ఉద్యోగంలోకి చేరిన ఉద్యోగులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాక్షించారు. ఉద్యోగ విరమణ అనంతరం అవసరైనపుడు ఉద్యోగులకు తన సలహాలు అందజేయాలని తెలిపారు. పలువురు జిల్లా అధికారులు మాట్లాడుతూ, జెడ్పీ సీఈవో గోవింద్ పదవీ విరమణ చేయడం అన్ని శాఖల ఉద్యోగులందరికీ తీరని లోటు అని అన్నారు. ఉద్యోగ నిర్వహణలో ఎంతో అనుభవం కలిగి ఉండి, ఉద్యోగులందరికీ ఎన్నో విలువైన సలహాలు, సూచనలు అందించారని వివరించారు. అనంతరం జెడ్పీ సీఈవో గోవింద్ మాట్లాడుతూ, తన ఉద్యోగ జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. సర్వీసులో సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో కృతజ్ఞతలు తెలియజేసారు. తనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కలెక్టర్, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా తన సూచనలు అధికారులకు అందిస్తానని అన్నారు. ఆ తర్వాత జెడ్పీ సీఈవో గోవింద్ దంపతులను జిల్లా కలెక్టర్, అధికారులు, కుటుంబ సభ్యులు పూల మొక్కలను అందించి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, జెడ్పీ సీఈవో కుటుంబ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు





పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ జన్మదిన వేడుకలు

**ముధోల్, నవంబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ లోని కొత్త బస్టాండ్ వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ 68వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భోస్లే గోపాల



రావు కంటి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్నాథ్, ఆత్మ డైరెక్టర్ కిషన్ పాతంగే,సద్దాం,సోషల్ మీడి యా కన్వీనర్, నజిమ్ హైమద్,సేవ దళ్ ముధోల్ మండల అధ్యక్షులు అనిల్,నాయకులు రావుల శ్రీనివాస్, కిషన్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, అజిజ్,కాలీద్ పటేల్, భుజంగ్ రావు,పల్లె నాగేష్,దిగంబర్, సందూరి యాదవ్, శంకర్, మహేష్, పోషట్టి, సురేష్, సాయ రెడ్డి,సురేందర్ పాటు తదితరులున్నారు.

## రాజ్యాంగం పట్ల ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలి అదనపు కలెక్టర్ శ్యామలదేవి

**ఆదిలాబాద్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

ప్రతి ఒక్కరు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. శనివారం సంజయ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల రిజర్వ్ పోలీస్ లైన్ లో పౌర హక్కుల రోజు సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగు డా.బి.ఆర్ అంబెడ్కర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్, అధికారులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలని, ఈ నెల 26 న ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకున్నామని అన్నారు. అన్ని వర్గాల వారికీ రాజ్యాంగం ద్వారానే హక్కు రావడం జరిగిందన్నారు. చదువుతో గౌరవం లభిస్తుందని, ప్రతి ఒక్కరు మంచిగా చదువుకోవాలని అన్నారు. విద్యార్థి దశనుండే మంచి అలవాట్లు అరవర్చుకోవాలని, ఆడపిల్లలకు పరిమితులు విధించకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడిపోతున్నారని, జిల్లా యంత్రాంగం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. అందరు చట్టాన్ని గౌరవించాలని, సేవాభావం కలిగి ఉండాలని, మనం చేసిన మంచి పనులతో సమాజంలో చిరస్థాయిగా నిలవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్య నిధి క్రింద ప్రభుత్వం 20 లక్షల రూపాయలు అందించడం జరుగుతున్నదని ఈ సందర్బంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# ఆదిలాబాద్ జిల్లాలో అధ్యయనం,పరిశీలనకు విశేష అవకాశాలు వున్నాయి

## - జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ శిక్షణలో భాగంగా జిల్లా పర్యటన పూర్తి చేసుకున్న ఐఆర్ఎస్, ఐఎస్ఎస్, ఐఆర్ఎంఎస్, ఐపీఓఎస్, ఐడిఏఎస్, ఐఇఎస్ అధికారుల బృందానికి నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన పర్యటనలో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, మునిసిపల్, పంచాయతీ రాజ్ సహా ప్రతి శాఖకు



సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడం భవిష్యత్ ప్రణాళికలు, పరిపాలనా నిర్ణయాల్లో మేలైన అవగాహనను కల్పిస్తుందని పేర్కొన్నారు. శిక్షణలో పాల్గొన్న అధికారులందరికీ 'ఆల్ ది బెస్ట్' తెలిపారు. అంతకుముందు శిక్షణలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, పర్యటనలో అధ్యయనం చేసిన అంశాలను, జిల్లాలోని వివిధ రంగాల పనితీరును ఆసక్తిగా గమనించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కోఆర్డినేటర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గ్రామ ఐక్యతకు నిదర్శనం

# రాయిగూడ పంచాయతీ

### - ఏకగ్రీవంగా పాలకవర్గం ఎంపిక

**సిరికొండ నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

అభివృద్ధి లక్ష్యంగా గ్రామం మొత్తం ఒక్కటై ముందడుగు వేసిన రాయిగూడ గ్రామ పంచాయతీలో పాలకవర్గం ఏకగ్రీవంగా ఏర్పడింది. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు కలిసి నిర్వహించిన ప్రత్యేక



సమావేశంలో ఎవరికీ ఎదురు లేకుండా సర్పంచ్‌తో సహా ఆరుగురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని గ్రామస్థులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం మేరకు శనివారం అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఏకగ్రీవం సాధించడం ద్వారా గ్రామం ఐక్యతను మరోసారి చాటుకుంది. సర్పంచ్ గా పేందూర్ లక్ష్మణ్ రావు, వార్డు సభ్యులుగా జుగ్నక లక్ష్మణ్, సిడం లక్ష్మీబాయి, సిడం రేణుకాబాయి, సిడం మదన్, పంద్రం మంజుల, పంద్రం దేవుబాయి లను ఎన్నుకున్నారు. సర్పంచ్ పేందూర్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. గ్రామంలో ఏకగ్రీవ వాతావరణం నెలకొనడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేసి, కొత్త పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పంద్రం హన్మంతరావు , మాజీ సర్పంచ్ జుగ్నక కృష్ణ, సిడం మదన్, మహాజన్, పంద్రం శ్రీకాంత్ దేవరి, సిడం అమృత్‌రావు, సిడం జైవంత్‌రావు, ఆత్రం శంబు, పంద్రం విట్ఠల్, ఆత్రం హన్మంతరావు, సిడం మనోహర్, తోడోషం అంతు తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ మార్చ్‌లో జిల్లా యువకులు

**బెల్లంపల్లి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు హైదరాబాదు నుంచి ప్రారంభమైన యూనిటీ మార్చ్ గుజరాత్ సర్దార్ పటేల్ యూనిటీ విగ్రహం వరకు కొనసాగి ముగుస్తుంది. ఈ యూనిటీ మార్చ్ లో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం రోజు గుజరాత్ రాష్ట్రంలోని వడోదర జిల్లాలో యూనిటీ మార్చ్ లో పాల్గొంటున్నారని అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన ప్రతినిధులు మాత్రమే పాల్గొంటున్నారని అన్నారు. ఈ దేశానికి సర్దార్ పటేల్ చేసినటువంటి సేవలను ఈ సంవత్సరం మొత్తం కూడా ప్రజలకు తెలిసే విధంగా భారత ప్రభుత్వము కార్యచరణ రూపొందించిందని అన్నారు. ముఖ్యంగా ఆనాడు మన తెలంగాణ ప్రాంతము నిజాం చేతిలో మన ప్రజలు అనిచివేయబడి బానిసలుగా ఉంటే దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క చొరవతో స్వాతంత్రం వచ్చిందని అన్నారు. సర్దార్ పటేల్ చొరవతో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛవాయులు పీల్చుకున్నారని సర్దార్ పటేల్ తెలంగాణకు పెద్దన్న పాత్ర పోషించాడని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**చింతలమానేపల్లి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

మండలం కర్జవెల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు చౌదరి




నారాయణ, చౌదరి లక్ష్మినారాయణ, డోకే లక్మాజీ, గోగుల గణపతి, టెకం బాణయ్య, గోమాసీఆశోక్, కుమ్మరి బీజ్జు, దుర్గం బాబురావు, మౌలాకౌర్ శంకర్, ఇస్తారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పిన

## మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ లో చేరిక

**జన్నారం, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జన్నారంలో గల ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పార్టీలో చేరిన తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ , కలమడుగు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బొంతల మల్లేష్ లకు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా కలిసిమెలిసి ఉండాలని, సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లాగా పని చేయాలన్నారు. మండలానికి చెందిన కీలక వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. వారికి పార్టీలో ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు. మండలానికి ముఖ ద్వారమైన పొనకల్ మేజర్ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా రంగంలో ఉన్న జక్కు భూమేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. పార్టీలో ఉంటూ ఇతర పార్టీల అభ్యర్థులను సహాయ సహకారాలు అందించే వారి పట్ల వ్యవహరించడం జరుగుతుందని, ఇప్పటికే కొందరి పేర్లు తన వద్ద ఉన్నాయని, ఆ పద్ధతి మార్చుకోవాలన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి మునుముందు రోజుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, దుర్గం లక్ష్మినారాయణ, సయ్యద్ ఫసియుల్లా, ఏనుగు సుభాష్ రెడ్డి, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా పోటీలతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ అభివృద్ధి చెందుతుంది

### - ప్రతి ఒక్కరు గెలుపు కొరకు పోటీపడాలి.

### - జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య.

**బెల్లంపల్లి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారానే క్రమశిక్షణ వారిలో పెరుగుతుందని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య అన్నారు.



శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని సివోఈ పీఎం శ్రీ మంచిర్యాల జిల్లాస్థాయి అథ్లెటిక్స్ వాలీబాల్, ఇతర క్రీడా పోటీలను డీఈవో జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీవోఈ పాఠశాలలో ఈ పోటీలు జరగడం గొప్ప విషయమన్నారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు, ఓటములను స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం పోటీ పడాలని పిలుపునిచ్చారు. బెల్లంపల్లి పట్టణం క్రీడాకారులకు క్రీడాభిమానులకు పుట్టినిల్లు అని పేర్కొన్నారు. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ అఖిల్ విజయసాగర్ నాయకత్వం వహించారు. జిల్లాలోని 25 పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పోచయ్య, వామన్ పిఈటి ముచ్చ కుర్తి రాజశేఖర్, పిఈటి వ్యాయామ ఉపాధ్యాయులు బండి రవి, మారయ్య, ఫణి రాజా సుదర్శన్, పద్మ, చాంద్ పాషా సుదీప్, రాజన్న, ప్రవీణ్ తదితర వ్యాయామ ఉపాధ్యాయులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ ఎండీ యాకూబ్, పీఎం శ్రీ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, ఎస్ ఓ విజయలక్ష్మి, సీవోఈ పాఠశాల పీఈటీలు అల్లూరి వామన్ పుచ్చకుర్తి, రాజశేఖర్ ఫిజికల్ డైరెక్టర్లు బండి రవి, ఫణి రాజా,మారయ్య, పద్మ, సుదర్శన్, ఎండి చాంద్ పాషా, సుదీర్ రాజన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ మార్గదర్శకాలను

# ఖచ్చితంగా పాటించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**




ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి దీపక్ తివారి తెలిపారు. శనివారం జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, త్రాగునీటి సౌకర్యం, ఇతర సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల మధ్యాహ్న భోజనం సిబ్బందిని, పారిశుద్ధ్య సిబ్బందిని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, విద్యార్థుల క్రీడా అవసరాల కొరకు తగు ఏర్పాట్లు చేయాలని, పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, నీటి అవసరాలకు పాఠశాల చేతిపంపు మరమ్మత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ నెల 28వ తేదీన విధులు నిర్వహించిన ఉపాధ్యాయుల నుండి విధి నిర్వహణలో అలసత్వానికి, సంఘటనకు కారణాలపై వివరణ తీసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. నారాయణ సింగ్ ను సస్పెండ్ చేస్తూ కౌటాల మండల విద్యాధికారిని ఆరోపణలపై వివరణ కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పాఠశాల తీరును నిర్ధారించుకోవాలని మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.